రాష్ట్రంలో కొత్తగా 4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబులు

- ప్రస్తుత అవసరాలకు సరిపడేలా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల భర్తీ
- కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్
- ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ టీమ్ : డీసీఏ అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర రాజ నర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కొత్తగా నాలుగు డ్రగ్ టెస్టింగ్ ల్యాబులను ఏర్పాటు చేయనున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. అదే విధంగా పెరిగిన అవసరాలకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను కూడా పెంచనున్నట్టు చెప్పారు. అదే విధంగా నాసిరకం, నకిలీ ఔషధాలను తయారు చేసే, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రజలు ఫిర్యాదు చేసేందుకు అనుకూలంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లలో ఫిర్యాదుల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. వీటితో రాష్ట్రంలో స్టేట్ విజిలెన్స్ టీమ్ పని చేస్తుందని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఎస్ఐడీసీ) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు, నాలుగు కొత్త ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే వారిపై, వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీసీఏ అధికారులను కోరారు. ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీల్లో మరింత విస్తతంగా తనిఖీలు చేయాలని సూచించారు. ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబులు ఏర్పాటు చేయాల్సిన అవసరముందని చెప్పారు. మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దనీ, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీసీఏ డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో సమన్వయం చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలనీ, ఆయా హస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను (మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు.

ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్ని డీసీఏ (డ్రగ్ కంట్రోల్ అథారిటీ) అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి ఔషధాలు సరఫరా చేసే సంస్థల తయారీ యూనిట్లను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలనీ, ర్యాండమ్‌గా మెడిసిన్ సాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు, తర్వాత కూడా ఈ ప్రక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించకపోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలనీ, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు.

పదేండ్లుగా కొత్త ల్యాబులు లేవు
డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్య పెంచలేదు : మంత్రికి తెలిపిన అధికారులు

నాసిరకం, నకిలీ మందులను అరికట్టేందుకు డీసీఏ పనితీరుపై మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గత పదేండ్లుగా రాష్ట్రంలో కొత్త ల్యాబులను ఏర్పాటు చేయలేదనీ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో 1956లో ప్రారంభమైన ల్యాబులో నెలకు అత్యధికంగా 400 నమూనాలను మాత్రమే పరీక్షించగలుగుతున్నామని వివరించారు. 2014 నాటికి దాదాపు 20 వేల మెడికల్ షాపులుంటే ప్రస్తుతం ఆ సంఖ్య 45 వేలకు పెరిగిందనీ, వాటికి అనుగుణంగా ల్యాబులు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్య మాత్రం పెరగలేదని తెలిపారు. కనీసం 150 మంది డ్రగ్ ఇన్ స్పెక్టర్లు అవసరముండగా ప్రస్తుతం 71 మంది మాత్రమే ఉన్నారనీ, మరో 80 పోస్టులు అదనంగా అవసరమని చెప్పారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు తీర్పు రిజర్వు

- హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు పూర్తి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసు తీర్పును హైకోర్టు రిజర్వులో పెట్టింది. మంగళవారం ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. తీర్పును తర్వాత వెలువరిస్తామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే, జస్టిస్ జె శ్రీనివాస్‌రావులతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ప్రకటించింది. బీఆర్ఎస్ తరపున గెలిచిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, వివేకానంద పిటిషన్లు దాఖలు చేశారు. అనర్హత పిటిషన్లపై విచారణ షెడ్యూల్ నాలుగు వారాల్లోగా ఖరారు చేయాలని సెప్టెంబర్ తొమ్మిదోతేదీన సింగిల్ బెంచ్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఆ తీర్పును రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు హైకోర్టులో అప్పీల్ పిటిషన్లు దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, వివేకానంద, బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి తరపు న్యాయవాదులు వాదించారు. స్పీకర్‌కు ఆదేశాలు జారీచేయడం కోర్టులో వీలుకాదని న్యాయశాఖ కార్యదర్శి తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి చెప్పారు. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును వాయిదా వేసింది.

ఒత్తిళ్లకు లొంగకుండా నివేదిక ఇవ్వండి

- బీఆర్ఎస్ ప్రతినిధి బృందం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా శాస్త్రీయంగా, లోతుగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని డెడికేటెడ్ కమిషన్ చైర్మెన్ బి వెంకటేశ్వర్‌రావును బీఆర్ఎస్ ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్‌లో బీఆర్ఎస్ బీసీ నేతలుశాసన మండలి విపక్ష నేత మధుసూధనాచారి, మండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్, మాజీ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు కమిషన్ చైర్మెన్‌కు వినతి పత్రం అందజేశారు.

టోక్యోలో మహాత్మాగాంధీ విగ్రహానికి స్పీకర్ నివాళి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జపాన్ దేశ పర్యటనలో భాగంగా బుధవారం టోక్యోలోని మహాత్మాగాంధీ విగ్రహానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి వెంట ఇండియన్ ఎంబసీ సెక్రటరీ ఇన్ జపాన్ ఉన్నారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగిన 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం స్టడీ టూర్‌లో భాగంగా న్యూజిలాండ్ దేశంలో పర్యటించారు. ఆ తర్వాత జపాన్‌కు చేరుకున్నారు.

రైతుల ముసుగులో బీఆర్ఎస్ కుట్ర

ఎంపీ మల్లు రవి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతులు ముసుగులో బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారని ఎంపీ మల్లు రవి ఆరోపించారు. ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయాలని పథకం ప్రకారం బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత రాకపోవడంతో కలెక్టర్‌పై దాడికి పాల్పడ్డారని విమర్శించారు. ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారనే భ్రమలు కల్పించేందుకే కొడంగల్ ఘటన జరిగిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కన్నుసన్నల్లో కలెక్టర్‌పై దాడి చేశారని పేర్కొన్నారు.

కలెక్టర్‌పై దాడి దురదృష్టకరం : ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడి దురదృష్టకరమని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రాపూర్‌లో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో జిల్లా పరిపాలన అధికారి కలెక్టర్‌పై దాడి చేయడం అనేది చూస్తుంటే ఈ ప్రజాస్వామ్యం ఎటువైపు వెళుతుందో ఆలోచించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మంచి పనులను అడ్డుకోవాలని చేస్తున్న ప్రయత్నమేనన్నారు. ఫార్మా కంపెనీల ఏర్పాటు కోసం ప్రజల అభిప్రాయాలను తీసుకుంటున్న సమయంలో దాడులు చేయడం సరైంది కాదని చెప్పారు.

ప్రభుత్వాన్ని బద్నాం చేసే యత్నం : అన్వేష్‌రెడ్డి

రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే కుట్ర బీఆర్ఎస్ నేతల్లో కనిపిస్తున్నదని కిసాన్ కాంగ్రెస్ చైర్మెన్ అన్వేష్‌రెడ్డి విమర్శించారు. వికారాబాద్ కలెక్టర్‌తోపాటు సబ్ కలెక్టర్, కుడా అధికారిపై హత్యా ప్రయత్నాన్ని ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. లగచర్లలో రైతుల ముసుగులో బీఆర్ఎస్ విధ్వంసానికి తెగ పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పథకం ప్రకారం దాడి చేయించారని ఆరోపించారు. రైతులకు ఏమైనా భిన్నాభిప్రాయాలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావు లేదు

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావులేదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో కలెక్టర్, ఉద్యోగులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అత్యంత వెనుకబడిన కొడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నా రనీ, అందుకు ప్రజలు తమ సహకారాన్ని అందించాలని కోరారు.

నిబద్ధత కలిగిన అధికారుల, ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ఎవ్వరు వ్యవహరించినా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజావాణిలో స్టేట్ నోడల్ అధికారి దివ్య ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారనీ, సమస్యలను పరిష్కరించే వేదికగా ప్రజావాణిని వాడుకోవాలని సూచించారు.

MEDPLUS HEALTH SERVICES LIMITED

CIN - L85110TG2006PLC051845
Regd. Office: H.No:11-6-56, Survey No: 257 & 258/1, Opp: IDPL Railway Siding Road, Moosapet, Kukatpally, Hyderabad-500037

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ. మిలియన్లలో)

	వివరాలు	స్టాండ్అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి) రిస్టేట్ రిఫర్ నోట్ 4	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి) రిస్టేట్ రిఫర్ నోట్ 4	ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)
1	పూర్తి ఆదాయం	1,584.76	1,801.71	1,004.41	15,877.68	14,975.37	14,189.54
2	పన్నుకు ముందు నికర లాభం	96.41	115.89	(0.62)	477.84	177.87	164.44
3	పన్ను తరువాత నికర లాభం	77.47	92.36	(0.62)	386.99	143.44	145.44
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం/(నష్టం) (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	77.47	92.36	5.22	386.99	143.44	168.21
5	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 2/- చొప్పున)	239.09	239.09	238.70	239.09	239.09	238.70
6	రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి ఇతర ఈక్విటీ						
7	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి (రూ. 2/- చొప్పున) (వార్షికం కానిది)						
	బేసిక్	0.65	0.77	(0.00)	3.24	1.20	1.22
	డైల్యూటెడ్	0.65	0.77	(0.00)	3.23	1.20	1.21

గమనికలు:

1) పై నివేదిక అనునది, సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్స్ (www.bseindia.com and www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.medplusindia.com) పై అందుబాటులో ఉంటాయి.

2) పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 12 నవంబర్, 2024న నిర్వహించిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి & రికార్డుపై తీసుకోబడినవి.

3) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద అవసరమైన పరిమిత సమీక్ష అనునది మెసర్స్, బి ఎస్ ఆర్& కంపెనీ, కంపెనీ యొక్క ఆడిటర్లు పూర్తి చేశారు.

4) సమీక్షించి త్రైమాసికపు కాలంలో ఎంహెచ్ఎస్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, కంపెనీ యొక్క పూర్తి స్వంతమైన సబ్సిడరీ విలీనం కొరకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ నుండి ఆమోదం స్వీకరించినది.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
MedPlus Health Services Limited
సం/-
జి.మధుకర్ రెడ్డి (డిఐఎన్ : 00098097)
మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఓ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12 నవంబర్, 2024

COUNTRY CLUB HOSPITALITY & HOLIDAYS LIMITED

CIN: L70102TG1991PLC012714
Regd. Office: 'Amrutha Castle', 5-9-16, Saifabad, Opp: Secretariat, Hyderabad – 500063.
Tel: 040-66848888, Fax: 040-66360609 E-mail: contact@countryclubmail.com,
Website: www.countryclubindia.net

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం
		30-09-2024	30-09-2023	31-03-2024	30-09-2024	30-09-2023	31-03-2024
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	1,105.52	1,386.75	6,853.24	949.31	1,278.80	5,236.39
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(320.07)	(362.70)	(19.53)	(311.17)	(361.83)	(378.84)
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(320.07)	(362.70)	(19.53)	(311.17)	(361.83)	(378.84)
4	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(336.72)	(406.35)	(121.75)	(327.82)	(405.47)	(485.87)
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-	-	-	-
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	3,269.30	3,269.30	3,269.30	3,269.30	3,269.30	3,269.30
7	రిజర్వులు (రివాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	33,194.19	32,911.15	33,570.84	27,106.55	27,205.03	27,975.80
8	సెక్యూరిటీస్ ప్రీమియం ఖాతా	49,624.72	49,624.72	49,624.72	49,665.52	49,665.52	49,665.52
9	నికర విలువ	36,706.19	36,423.14	37,082.84	30,812.39	35,114.88	31,170.40
10	బాకీపడిన డెట్	3,834.54	7,198.16	8,456.62	3,834.54	3,834.54	8,456.62
11	బాకీపడిన రిడీమబుల్ ప్రీఫెరెన్స్ షేర్లు	-	-	-	-	-	-
12	డెట్ ఈక్విటీ రెషియో	0.10	0.20	0.23	0.12	0.11	0.27
13	వాటా ఒక్కంటికి రాబడులు (రూ. 2/-చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)	-	-	-	-	-	-
	బేసిక్	(0.21)	(0.25)	(0.07)	(0.20)	(0.25)	(0.30)
	డైల్యూటెడ్	(0.21)	(0.25)	(0.07)	(0.20)	(0.25)	(0.30)
14	క్యాపిటల్ రీడెంప్షన్ రిజర్వు	-	-	-	-	-	-
15	డిబెంచర్ రీడెంప్షన్ రిజర్వు	-	-	-	-	-	-
16	ఇంట్రెస్ట్ సర్వీసు కవరేజీ రెషియో	0.78	0.66	4.30	0.78	0.66	4.30

గమనిక: ఎ) సెబీ (లిస్టింగ్ అండ్ అధర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం / వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీ వెబ్‌సైట్స్ అనగా: (www.bseindia.com & www.nseindia.com) పై మరియు ఇవి కంపెనీ యొక్క వెబ్‌సైట్లు: (www.countryclubindia.net) పై కూడా అందుబాటులో ఉంటాయి.

బి) అకౌంటింగ్ విధానాల్లో ఏదేని మార్పుల కారణంగా నికర లాభం/ నష్టం, పూర్తి సమగ్ర ఆదాయం లేదా ఏదేని ఇతర సంబంధిత ఫైనాన్షియల్ ఐటం(ల)పై ప్రభావం ఉన్నచో ఫూట్ నోట్ విధానం ద్వారా డిస్క్లోజ్ చేయబడును.

సి) వర్తించునట్లు ఐఎన్‌డి-ఏఎస్ రూల్స్/ఏఎస్ రూల్స్‌ను అనుసరించి లాభం మరియు నష్టాల నివేదికలో మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలు సర్దుబాటు చేయబడినవి.

For **COUNTRY CLUB HOSPITALITY & HOLIDAYS LIMITED**
Sd/-
Y. Siddharth Reddy
Vice Chairman, JMD & CEO
DIN: 00815456

Place : Hyderabad
Date : 12-11-2024

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality

ఎల్‌బి నగర్ బ్రాంచ్, 3-11-114, ప్లాట్ నెం.2, 1వ అంతస్థు, శ్రీ నిలయం, ఆర్టీసీ కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074.ఫోన్ : 040-49501072/7625079163
Email : lbnagar@canfinhomes.com (CIN No.: L85110KA1987PLC008699)

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

క్రింది సంతకందారుడు **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు అధీకృత అధికారి. సదరు అధికారివారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకోనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీత /సహ-ఋణగ్రహీత / హామీదారులకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60రోజుల లోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీతలు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తిని సదరు నిబంధనలులోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఈ దిగువ తెలిపిన తేదీన క్రింది సంతకందారుడు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

క్ర సం	ఋణగ్రహీతలు మరియు హామీదారుల పేర్లు	స్థిరాస్తుల వివరములు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనత తేది
1)	శ్రీమతి బోరెడ గాయత్రి, భర్త: శ్రీ బోరెడ రమేష్ కళ్యాణ్ కుమార్ మరియు శ్రీ బోరెడ రమేష్ కళ్యాణ్ కుమార్, తండ్రి: బోరెడ ఆగమయ్య రమేష్	హైదరాబాద్, జమీస్తాపూర్, బాపూజీ నగర్ వద్దనున్న నెం.1-6-175/72/1/ఎ గా గల 162 చ॥గ॥ గల 850 చ॥అ॥ మరియు అవిభాజ్యపు వాటా 22 చ॥గ॥లలోని గ్రౌండ్ ఫ్లోర్ జి1. **భూమి హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.10&9, **దక్షిణం:** 20అ॥ వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.12, **పడమర:** ప్లాట్ నెం.14. **ప్లాట్ హద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఫ్లాట్ నెం.జి2.	02.05.2024	రూ. 36,52,215/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల యాభై రెండు వేల ఎనిమిది రెండు వందల పదిహేను రూపాయలు మాత్రమే)	06.11.2024
2)	శ్రీమతి గూడపర్తి పుణ్యవతి, భర్త: శ్రీ గూడపర్తి శివకుమార్ మరియు శ్రీ గూడపర్తి శివ కుమార్, తండ్రి: గూడపర్తి శంకర్	హైదరాబాద్, జమీస్తాపూర్, బాపూజీ నగర్ వద్దనున్న నెం.1-6-175/72/1/ఎ గా గల 162 చ॥గ॥ గల 850 చ॥అ॥ మరియు అవిభాజ్యపు వాటా 22 చ॥గ॥లలోని ఫస్ట్ ఫ్లోర్ ఎఫ్1. **భూమి హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.10, **దక్షిణం:** 20అ॥ వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.12, **పడమర:** ప్లాట్ నెం.14. **ప్లాట్ హద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఫ్లాట్ నెం.ఎఫ్2.	02.05.2024	రూ. 36,47,818/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల నలభై ఏడు వేల ఎనిమిది ఎనిమిది వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే)	06.11.2024
3)	శ్రీమతి గూడపర్తి స్వప్న, తండ్రి: శ్రీ గూడపర్తి యాదగిరి మరియు శ్రీ ఈపూరు వినోద్ కుమార్, తండ్రి: ఈపూరు రాములు	హైదరాబాద్, జమీస్తాపూర్, బాపూజీ నగర్ వద్దనున్న నెం.1-6-175/72/1/ఎ గా గల 162 చ॥గ॥ గల 850 చ॥అ॥ మరియు అవిభాజ్యపు వాటా 22 చ॥గ॥లలోని ఫస్ట్ ఫ్లోర్ ఎఫ్2. **భూమి హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.10&9, **దక్షిణం:** 20అ॥ వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.12, **పడమర:** ప్లాట్ నెం.14. **ఫ్లాట్ హద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం.ఎఫ్1, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** కారిడార్, **పడమర:** రోడ్డు.	02.05.2024	రూ. 36,53,102/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల యాభై మూడు వేల ఎనిమిది నూట రెండు రూపాయలు మాత్రమే)	06.11.2024
4)	శ్రీమతి కుందనపల్లి సరిత, భర్త: శ్రీ కుందనపల్లి హరి చందర్ మరియు శ్రీ కుందనపల్లి హరిచందర్, తండ్రి: కుందనపల్లి రాములు	హైదరాబాద్, జమీస్తాపూర్, బాపూజీ నగర్ వద్దనున్న మున్సిపల్ నెం.1-6-175/72/1/ఎ, (పిటిఐఎన్ నెం.1090135977) గా గల 162 చ॥గ॥లలో అవిభాజ్యపు వాటా 20.25 చ॥గ॥లలోని సెకండ్ ఫ్లోర్ ఎస్2. **భూమి హద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇల్లు & 4'-6" వెడల్పు కామన్ ఓపెన్ స్పేస్, **దక్షిణం:** 20అ॥ వెడల్పు రోడ్డు, **తూర్పు:** ఇంటి నెం.1-6-174/12/1 & 12/1ఎ & 6'-0" వెడల్పు, కామన్ ఏరియా స్పేస్ & 1-6-174/12/1 & 12/1/ఎ, **పడమర:** పొరుగువారి ఇంటి నెం.1-6-174/బి/14 & 4'-6' వెడల్పు కామన్ ఓపెన్ స్పేస్. **ఫ్లాట్ హద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఫ్లాట్ నెం.ఎస్1	02.05.2024	రూ. 36,69,716/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల పదహారు రూపాయలు మాత్రమే)	06.11.2024

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన బకాయి మరియు వడ్డీ **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది: 12.11.2024, ప్రదేశం: ఎల్‌బి నగర్, హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్